

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 04 మే 2024



# టీడీపీ నిర్మాణం... బీజేపీ శక్తి... జనసేన పోరాటం... రాష్ట్ర ప్రగతికి చోదకాలు



* జగన్ కు ఎన్నికల ఆరాటం తప్ప.. రాష్ట్ర భవిష్యత్తు పట్టదు
* భయపెట్టి ఓట్లు అడుగుతున్న జగన్
* విజన్ 2047లో రాష్ట్ర యువత నుంచే అధిక భాగస్వామ్యం ఉండాలి
* నెల్లూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
* నెల్లూరు ప్రజాగళం సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 2019 ఎన్నికల్లో దణ్ణం పెట్టి ఓట్లు అడిగిన జగన్– ఇప్పుడు వేలు చూపించి ప్రజలను భయపెట్టి ఓట్లు వేయమని అడిగే స్థాయికి వచ్చాడు. ప్రజలను హెచ్చరించేలా అతడి మనస్తత్వం మారిపోయింది. ఇదీ జగన్ అసలు నైజం అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. జగన్ లాంటి వ్యక్తిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటే అతడిలాగే తయారవుతాం. యద్భావం తద్భవతి అన్నట్లు... మన మతి ఎంతో గతి అంతే అవుతుంది. అతడిని స్ఫూర్తిగా తీసుకుంటే అలాగే యువత తయారవుతుంది అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల సభలో ఆయన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “నాకు విలువైన జ్ఞానం అందించిన నేల నెల్లూరు. ఇంతటి పోరాటానికి, జగన్ వంటి దుర్మార్గమైన వ్యక్తితో తలపడటానికి నెల్లూరు నాకు బీజం వేసింది. అలాంటి నేలలో మరోసారి ఇంతటి ప్రజాభిమానం మధ్య ముందుకు రావడం ఆనందాన్ని నింపింది. జగన్ లాంటి వ్యక్తికి కేవలం ఎన్నికలే అజెండా. ప్రజల సమస్యలు అతడికి పట్టవు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే బయటకు వస్తాడు. భావితరాల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే మనస్తత్వం అతడికి లేదు.




* యువశక్తితో 2047కు సూపర్ పవర్ గా భారతదేశం

90వ దశకాల్లో చంద్రబాబు గారు విజన్ 2020 అంటే ఏం జరుగుతుంది అనే ఆసక్తి ఉండేది. అయితే ఈ రోజు హైదరాబాద్ ను చూస్తే, అక్కడున్న అభివృద్ధిని పరిశీలిస్తే భవిష్యత్తు కోసం అప్పట్లోనే శ్రీ చంద్రబాబు గారు ఆలోచించిన తీరు గొప్పగా అనిపిస్తుంది. ఇప్పుడు మరోసారి విజన్ 2047 తో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు భారతదేశాన్ని ప్రపంచలోనే సూపర్ పవర్ చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీనిలో యువత భాగస్వామ్యమే ప్రధానం. యువతలోని శక్తికి పదునుపెడితే అది దేశ అభివృద్ధికి ఇంధనంగా మారుతుంది. అలాంటి యువతరాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి అధికంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం అనేది మా లక్ష్యం. దీనికి యువతను అన్ని రంగాల్లో సంసిద్ధం చేస్తాం. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రాగానే యువత నైపుణ్య గణన చేపడతాం. వారిలోని ప్రతిభ, ఆసక్తిని తగిన విధంగా మదించి, దానికి అనుగుణంగా శిక్షణ ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. ఇది యువత భవిష్యత్తుకు, అలాగే దేశ భవిష్యత్తుకు ప్రయోజనంగా మారుతుంది. వారి నైపుణ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించే ప్రక్రియను చేపడతాం.

* రాష్ట్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరం

ఒక దేహానికి ఒక రక్తనాళం ఎలా అయితే సరిపోదో ఒక రాష్ట్రానికి ఒక నాయకత్వం కూడా సరిపోదు. అందరి ఆలోచనలు, విజన్, ప్రణాళిక, ఆచరణ ఉంటే తప్ప ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధిలో పురోగమించదు. దీనికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అనే కోణంలోనే తెలుగుదేశం పార్టీ నిర్మాణం, బీజేపీ శక్తి, జనసేన పోరాట బలం కలగలిపిన నాయకుల సమూహంతోనే ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ఇది ఆంధ్రప్రదేశ్ కు కొత్త దశ, దిశా చూపుతుంది. మళ్లీ రాష్ట్రం వెలుగులు చిందించేలా ప్రయాణం మొదలుపెడుతుంది. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం విడిచి పారిపోతాం.. అని చాలామంది చెబుతున్నారు. ఎక్కడికి పారిపోతాం.. ఎక్కడికి వలస వెళ్తాం. ఇది మన నేల, ఇది మన రాష్ట్రం. జగన్ లాంటి దాష్టికులతో పోరాడాలి తప్ప పారిపోవడం సరికాదు. ఓ చెట్టు మీద పక్షి అయితే వలస వెళ్లిపోతుంది. మనం ఈ నేలలోనే వేళ్లూనుకున్న చెట్టులాంటి వాళ్లం. ఎక్కడికి వెళ్తాం..? అంతా సమష్టిగా జగన్ లాంటి వారితో పోరాడాలి. మన నేలలో మనమే ఉంటాం అని చాటి చెప్పాలి. మన హక్కుల్ని మనం కాపాడుకోవాలి. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అండగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా పాలన సాగిస్తాం. నెల్లూరు కూటమి ఎంపీ అభ్యర్థిగా శ్రీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి గారికి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ పొంగూరు నారాయణ గారికి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గార్లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, దీవించండి” అని కోరారు.






## ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీఏ కూటమి ముఖ్య లక్ష్యం



శతఘ్ని న్యూస్: తిరుపతి: బిసి గౌడ్ సంఘ నాయకుల ఆత్మీయ సమావేశంలో బిజెపి, జనసేన, టిడిపి బలపరిచిన బిజెపి ఎంపీ అభ్యర్థి వర ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరని శ్రీనివాసులు కుమారుడు మదన్, నరసింహ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం జనసేన, టిడిపి, బిజెపి పొత్తు పెట్టుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే ప్రజలు వ్యతిరేకత మొదలయిదున్నారు. స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీకుండా అడ్డుకున్నారు. ఆ ఎన్నికల్లో వైసిపి నైతికంగా ఓడిపోయింది అన్నారు. జనసేన టిడిపి బిజెపి పోటీ చేసి ఉంటే వైసిపి శక్తి ఎంతో జగన్మోహన్ రెడ్డికి అర్థం అయ్యివుంటుంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగాలు, లేకుండా పోయాయి అన్నారు, జగన్ అధికారం మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదన్నారు మళ్లీ సీఎం అవడం కోసం ధనం, దౌర్జన్యాలను ఆయుధాలుగా మార్చుకున్నారు. ప్రకృతి వనరులతో పాటు రాష్ట్రాన్ని లూటీ చేయడమే తన లక్ష్యంగా మార్చుకున్నాడు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దొంగ ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మూడు పార్టీలు సమన్వంతో పనిచేసి జగన్ రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. బీసీల తోడ్పాటు చాలా అవసరమని అందరికీ తెలియజేశారు. జనసేన టిడిపి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ భవన్, కాపు భవన్, జగజీవన్ రామ్ భవన్ తిరుపతి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఉమ్మడి ప్రభుత్వం ఉంటుంది అని తెలియజేశారు. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గారి గుర్తు వరుస నెంబర్ 3 గాజు గ్లాస్ మీద, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావు గారు వరుస నెంబరు 4 కమలం గుర్తు మీద ఓటు వేసి జనసేన బిజెపి గెలుపుకు తిరుపతి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నాము.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 04 మే 2024







# ప్రకాశం జిల్లా వరప్రదాయని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే




* ప్రకాశం జిల్లాని సశ్యశ్యామలం చేస్తాం
* వెలిగొండను వైసీపీ నిర్లక్ష్యం చేసింది
* ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తానన్న జగన్ ఖాళీ సొరంగాలు ప్రారంభించాడు
* వైసీపీ ఎమ్మెల్యేలు అందలం ఎక్కితే మన భవిష్యత్తుని చంపేస్తారు
* కూటమి ప్రభుత్వంలో తొలి సంతకం మెగా డీఎస్సీపైనే
* ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా
* స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణ
* కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి.. మీ కష్టంలో నేనుంటా
* గిద్దలూరు వారాహి విజయభేరి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'కరవుతో అల్లాడుతున్న ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు వరప్రదాయని. అలాంటి ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం జిల్లాలో 23 మండలాల పరిధిలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు, కడప జిల్లాల్లో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించొచ్చు. ప్రాజెక్టు పూర్తి చేశాకే ఎన్నికలకు వెళ్తామని చెప్పిన జగన్... నీళ్లు లేకుండా ఖాళీ సొరంగాలను ప్రారంభించాడు. కూటమి ప్రభుత్వం రాగానే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి... ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. ఎన్నికల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తారు తప్ప... రైతాంగం కన్నీరు తుడవడానికి చిన్నపాటి సాగు నీటి ప్రాజెక్టు కట్టాలంటే వైసీపీ నాయకులకు మనసు రాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ప్రతి చేతికి పని – ప్రతి చేనుకు నీరు అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తామని వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం గిద్దలూరులో జరిగిన వారాహి విజయ భేరీ సభలో ప్రసంగించారు. గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి శ్రీ అశోక్ రెడ్డి, ఒంగోలు లోక్ సభ అభ్యర్థి శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "గిద్దలూరులో మా జనసైనికుడు శ్రీ వెంగయ్య నాయుడుని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేని ఓడించకపోతే మాది జనసేనే కాదు అని చెప్పాను. పారిశుధ్యం బాగాలేదని అడిగితే వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. నిండు నూరేళ్లు ఉండాల్సిన ఆయన భార్య పసుపు కుంకుమలు చెరిపేశారు. ఇక్కడ అభ్యర్థి ఎవరైనా వైసీపీని ఓడించి తీరుతాం. వైసీపీ బెదిరింపులు, గూండాగిరికి భయపడేదే లేదు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం, రాయలసీమ వెనకబాటుతనం అంటారు. ప్రకాశం జిల్లా వెనకబాటుతనం గురించి ఎవరూ మాట్లాడరు. మా నాన్న గారి ఉద్యోగరీత్యా రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరిగాం. ఇక్కడ ఒంగోలు, కనిగిరి ప్రాంతాల్లో ఉన్న ఫ్లోరోసిస్ ఇబ్బందులు కళ్లారా చూశాను. వెలిగొండ ప్రాజెక్టు వస్తే మార్కాపురం, గిద్దలూరుతో పాటు నెల్లూరు జిల్లాకు కూడా ఉపయోగపడుతుంది.

*** ఓటు వేయాల్సిందేనంటూ జగన్ బెదిరిస్తున్నాడు**

వైసీపీ ఎమ్మెల్యేలు ఎవ్వరు అందలం ఎక్కినా మన భవిష్యత్తుని చంపేస్తారు. ఎవరైనా రెండు చేతులు ఎత్తి ఓట్లు అడుగుతాం. ఈ ముఖ్యమంత్రి వేలు చూపిస్తూ సిద్ధం మీరు ఓటు వేయాలి అంటూ బెదిరిస్తున్నాడు. ఆ బెదిరింపులు నీ ఇంట్లో, నీ నియోజకవర్గంలో చేసుకో. రాష్ట్రంలో ఎవరు భయపడతారు. ప్రజలు ఇచ్చిన ధైర్యంతో పార్టీని నడిపిస్తున్నాం. జనసేన, జన సైనికులు అస్సలు భయపడరు. గత ఐదేళ్లుగా గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసింది అరాచకాలు, అందర్నీ భయపెట్టడమే. గిద్దలూరులో నాకు ఒంటరిగా పోటీ చేసే సత్తా ఉండి కూడా ఐదు కోట్ల ప్రజల భవిష్యత్తు కోసం తగ్గి ఈ నియోజకవర్గాన్ని త్యాగం చేశాం. శ్రీ చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు అంతా బయటికి రావడానికి భయపడుతున్న సమయంలో నేనొక్కడినే వెళ్లి సంఘీభావం తెలిపాను. ఒంటరిగా పోటీ చేసే సత్తా లేక కాదు. ఓటు చీలకూడదు అన్న మాటకు కట్టుబడి ముందుకు వెళ్లాం. ఇక్కడ పోలీసులు వైసీపీ కార్యకర్తలుగా మారి ప్రజల్ని భయపెడుతున్నారని చెబుతున్నారు. వారిని భయపెడితే ఏం చేస్తాం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు రోడ్ల మీదకు వచ్చి నిలబడే ధైర్యం వస్తే ఆ ధైర్యమే జగన్, వైసీపీ నాయకులకు వెన్నులో చలి తెప్పిస్తుంది. వైసీపీ గూండాల నుంచి ఆంధ్రప్రదేశ్ ధైర్యంగా ఉందంటే అది జనసైనికులు ఇచ్చిన గుండె ధైర్యమే.

*** ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రం డబ్బు ఉంటుంది**

జగన్ ది కడుపు కాదు.. కంభం చెరువు. ఎంత తిన్నా, ఎంత దోచేసినా సరిపోదు. ఆ కంభం చెరువుని ప్రజల కోసం 6 వేల ఎకరాల్లో శ్రీకృష్ణ దేవరాయల వారు కట్టించారు. ఆ చెరువు చుట్టూ టూరిజం ప్రాజెక్టు చేపడితే ఇక్కడి యువతకు ఉపాధి దొరుకుతుంది. జగన్ ఎంతసేపు తను ఇచ్చే వాడు ప్రజలంతా తన మోచేతి నీళ్లు తాగేవారిలానే చూస్తున్నాడు. మనం కట్టిన టాక్సుల డబ్బే పథకాల రూపంలో ఇస్తున్నాడు. జగన్ మాత్రం తానే ఇస్తున్నట్టు కథలు చెబుతాడు. ఇది మనం టాక్సులు కట్టిన సొత్తే. పెద్దలకు పింఛన్ పథకం మొదలు పెట్టింది శ్రీ దామోదరం సంజీవయ్య గారు. అదేదో వీళ్లే కనిపెట్టినట్టు చెబుతారు. గిద్దలూరులో నాయకులకు ఎన్నికల్లో గెలవడానికి రూ. 150 కోట్లు ఖర్చు చేయడానికి డబ్బులు ఉంటాయి. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మాత్రం డబ్బు ఉండదు. గిద్దలూరు పట్టణానికి కనీసం మౌలిక సదుపాయాలు లేవు. ఇక్కడ వందల కోట్ల రూపాయిల మైనింగ్ మాత్రం ఉంది. కూటమి ప్రభుత్వంలో ఇక్కడ డబ్బు ఇక్కడే ఖర్చు చేసి గిద్దలూరు అభివృద్ధి బాధ్యత తీసుకుంటాం. జగన్ పచ్చటి మొక్కలు కనబడితే కొట్టివేయడం మినహా ఓ మొక్క పాతడం తెలియదు. ఎప్పుడూ భూమిలో ఉన్న ఖనిజాలు దోచేద్దామన్న ధ్యాస తప్ప విత్తనం నాటి పంట పండిద్దామన్న ధ్యాస ఉండదు. నేను రైతు పక్ష పాతిని, యువత పక్ష పాతిని మీకు ఉపాధి అవకాశాలు కావాలని కోరుకుంటాను.

*** తలసేమియా వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు పెన్షన్**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తాం. నిరుద్యోగులకు రూ. 3 వేల భృతి ఇస్తాం. వృద్ధాప్య పెన్షన్ రూ. 4 వేలు చేస్తాం. దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తిగా కదల్లేని స్థితిలో ఉంటే రూ. 15 వేలు అందిస్తాం. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రూ. 10 వేలు పెన్షన్ ఇస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ చేస్తాం. ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు, ఆర్టీసీ ప్రయాణం ఉచితం చేస్తాం. స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు చొప్పున ఎంతమంది స్కూలుకు వెళితే అంతమందికి అందిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. పేదల కడుపు నింపడానికి అన్నా క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లను వైసీపీ 24కు తగ్గించింది. దీంతో చాలా మంది బీసీలు రాజకీయ ప్రాధాన్యం కోల్పోయారు. కూటమి అధికారంలోకి రాగానే బీసీల రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచుతాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నిధులను వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ. 450 కోట్లను వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించింది. సంక్షేమ నిధిని తిరిగి పునరుద్ధరిస్తాం. అలాగే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డ్స్ అందిస్తాం. విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయంబర్స్మెంట్ చేసే బాధ్యత తీసుకుంటాం. సీపీఎస్ రద్దుకు ఏడాదిలోగా బలమైన పరిష్కారం తీసుకొస్తాం. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

*** వైసీపీలో ఎవ్వరికీ గౌరవం ఉండదు**

వైసీపీలో ఎవ్వరికీ గౌరవం ఉండదు. అలా గౌరవం లేకే శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు బయటకు వచ్చారు. ఆయన ప్రజల మనిషి. నేను ఆయన తరఫున ఓటు వేయమని అడిగేందుకు వచ్చాను. శ్రీ శ్రీనివాసులు రెడ్డి గారిని గెలిపించండి. గెలిచాక ఒంగోలు పార్లమెంటుతో పాటు గిద్దలూరు అభివృద్ధి బాధ్యత ఆయన తీసుకుంటారు. గిద్దలూరుకి ఆర్టీసీ డిపో సాధిస్తారు. టూరిజం హబ్ గా మారుస్తారు. ఇక్కడ వలసలు ఆగాలి. అంటే పరిశ్రమలు రావాలి. యువత, ఆడపడుచులు నన్ను నమ్మి మీకు మద్దతు ఇస్తారు. మీరు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి. మహిళలకు వారి కాళ్ల మీద నిలబడే శక్తిని ఇవ్వండి. శ్రీ అశోక్ రెడ్డి గారిని అసెంబ్లీకి పంపండి. ఆయనతోపాటు నేను కూడా గిద్దలూరుతోపాటు 175 నియోకవర్గాల బాధ్యత తీసుకుంటాం. అసెంబ్లీలో మీ తరపున గళం విప్పుతాం. మీ భద్రత మా బాధ్యత" అన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 మే 2024




# కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో గంజాయి మాఫియాపై ఉక్కుపాదం




* ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం
* జగన్ పచ్చి అబద్ధాల కోరు
* మద్యపానాన్ని నిషేధించాకే ఓటు అడుగుతానన్నావ్... ఆ మాట ఏమైంది..?
* ప్రకటనల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచి చేయడంలో లేదు
* ప్రకృతి సంపద కొల్లగొట్టి వైసీపీ నాయకులు కోట్లు దోచుకున్నారు
* నాడు-నేడు అంటూ గొప్పలు... ఐదేళ్లలో 7,300 స్కూల్స్ మూత
* కైకలూరును స్మార్ట్ మున్సిపాలిటీగా మారుస్తాం
* జర్నలిస్టులను సైతం వైసీపీ ప్రభుత్వం వేధించింది
* కైకలూరు వారాహి విజయభేరి బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించాలి. జగన్ మాత్రం వార్నింగ్ ఇస్తున్నట్లు చూపుడు వేలు చూపిస్తూ సిద్ధం.. సిద్ధం అంటూ పెద్ద పెద్ద పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా వేయించాడు. ఆ పోస్టర్లలో జగన్ హావభావాలు చూస్తే వైసీపీకి ఓటు వేయకపోతే చంపేస్తాం, నీ భూములు కబ్జా చేస్తాం. సంక్షేమ పథకాలు తొలగిస్తామని హెచ్చరించినట్లు ఉంద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. చూపుడు వేలు చూపిస్తూ జగన్ మనకు వార్నింగ్ ఇస్తే... మనం కూడా ఓటు అనే ఆయుధంతో ఆయన అవినీతి కోటలు బద్దలు కొడదామని అన్నారు. శుక్రవారం కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి శ్రీ కామినేని శ్రీనివాస్, ఏలూరు లోక్ సభ అభ్యర్థి శ్రీ పుట్టా మహేష్ యాదవ్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "దేశంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరు అని చిన్నప్పుడు మనం పాఠాల్లో చదువుకున్నాం. అంతటి విశిష్టమైన కొల్లేరు సరస్సు నేడు కాలుష్య కాసారంగా మారిపోయింది. ఒకప్పుడు విదేశీ పక్షులకు విడిదిగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు నిర్జీవంగా మారిపోయింది. సగటు మనిషి కోరుకునేది సొంత ఇల్లు, మంచి ఆరోగ్యం, కలుషితం కాని నీరు. ఇవేవి లేనప్పుడు ఉపయోగం ఉండదు. ఈ రోజు మన భూగర్భజలాలు చాలా వరకు కలుషితం అయిపోయాయి. తాగటానికి పనికి రాకుండా పోయాయి. మనం ఎంత సంపాదించి ఏం లాభం.

*** ఎమ్మెల్యేకీ, ఆయన కొడుక్కి ఎందుకు భయపడాలి..?**

స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నియంత పాలన సాగిస్తున్నాడు. సహజ వనరులైన ఇసుక, మట్టి కొల్లగొడుతున్నాడు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కొడుకు రైతులను బెదిరించి దాదాపు 50 ఎకరాలు కబ్జా చేశాడు. ఎమ్మెల్యే, ఆయన కొడుకు అంటే ఎందుకంత భయపడుతున్నారు? వాళ్లు ఏమైనా పై నుంచి దిగొచ్చారా..? కైకలూరు ఏమైనా వాళ్ల సొంతమా..? సమాజం భయం గుప్పెట్లో ఉండిపోయింది. నేను వస్తే ఎండను సైతం లెక్క చేయకుండా ఇంత మంది యువత రోడ్లు మీదకు వచ్చారు. అలాగే నేను లేనప్పుడు కూడా అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి. నేను కైకలూరు నుంచి ఒకటే చెబుతున్నాను... ఏ ఎమ్మెల్యే అయినా ప్రజలను ఇబ్బంది పెడితే వారి అవినీతి కోటలు బద్ధలు కొడతాం.

*** జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు**

ఒక్క ఛాన్స్ ... ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ... రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన రోడ్లను నిర్లక్ష్యం చేశాడు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ చేయలేదు. ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ ఇస్తామని హామీ ఇచ్చి జోన్ల విధానం తీసుకొచ్చాడు. మత్స్యకారులకు జీవనోపాధిని దెబ్బతీశాడు. ఇసుక, మద్యంపై వేలకోట్లు దోచుకున్నాడు. ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేయడానికి, తిరిగి తొలగించడానికి రూ.2,300 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రకటనలకు మరో రూ. 400 కోట్లు, వాలంటీర్లు ద్వారా సాక్షి పేపర్ కొనుగోలు చేయడానికి రూ. 200 కోట్లు ఖర్చు చేయడం తప్ప... జగన్ ప్రజలకు చేసిన మంచి ఏమీ లేదు. ఆయన పచ్చి అబద్ధాల కోరు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు. మాట తప్పాడు. మద్యపానాన్ని నిషేధించాకే ఓట్లు అడుగుతాను అన్నాడు... ఇప్పుడు రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తున్నాడు. మాట మీద నిలబడని ఇలాంటి వ్యక్తికి ఓట్లు అగితే అర్హత కూడా లేదు.

*** యువతను మాదక ద్రవ్యాల మత్తులో ఉంచుతున్నారు**

నాడు- నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేశాం అని గొప్పలు చెప్పుకునే జగన్ ... 7,300 ఎయిడెడ్ పాఠశాలు, కళాశాలలను మూసేశాడు. ఈ ఐదేళ్ల కాలంలో 5 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు ఉన్న విద్యార్థులు దాదాపు 62 నుంచి 68 వేల మంది చనిపోయారు. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైపోయారు. 25 వేల కిలోల మత్తు పదార్థాలు విశాఖ తీరంలో దొరికాయి. రాష్ట్రంలో 23 లక్షల మంది యువత గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కూటమి అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతాం. వైసీపీ నాయకులు వారి జేబులో డబ్బులు తీసి మనకి సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. మనందరి కష్టార్జితంతో కట్టిన పన్నుల ద్వారా వారు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మన డబ్బుకు ముఖ్యమంత్రి అనేవాడు ధర్మకర్త మాత్రమే. మన డబ్బులు ఇష్టానుసారం మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి దోచిపెడతాం అంటే కుదరదు. కైకలూరు టికెట్ భారతీయ జనతా పార్టీకి కేటాయించడానికి బలమైన కారణం ఉంది. బీజేపీ నుంచి శ్రీ కామినేని శ్రీనివాస్ గారు ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన మృదుస్వభావి, ఇచ్చిన మాటకు కట్టుబడే మనిషి. 2014లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా రాష్ట్రానికి సేవలందిస్తున్నాడు... ఉద్దానం సమస్యను తీసుకెళ్లాను. చంద్రబాబు నాయుడు గారికి, నాకు వారధిలా పని చేస్తూ సమస్య పరిష్కారానికి ఆయన కృషి చేశారు. కొల్లేరు కాంటూరు సమస్యను గుర్తు పెట్టుకొనే ఈ ప్రాంతం నుంచి బీజేపీకి సీటు కేటాయించాం. ఆయనను గెలిపించుకుంటే కాంటూరు సమస్యను తప్పక పరిష్కరిస్తారు. ముఖ్యంగా జనసైనికులు, వీరమహిళలు, జనసేన మద్దతుదారులకు చెబుతున్నాను... కూటమిని ఓడించడానికి జగన్ అనేక కుతంత్రాలు పన్నుతున్నాడు. ఇక్కడ స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. కైకలూరులో మన కూటమి అభ్యర్థి శ్రీ కామినేని శ్రీనివాస్ గారు ఆయన కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారు. అలాగే ఏలూరు ఎంపీ అభ్యర్థిగా శ్రీ పుట్టా మహేష్ యాదవ్ గారు కూటమి అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. వారిని అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత మనం తీసుకుందాం.

*** కైకలూరును మున్సిపాలిటీగా మారుస్తాం**

కైకలూరు దినదినాభివృద్ధి చెందుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీగానే మిగిలిపోయింది. వైసీపీ పెద్దలు కైకలూరును మున్సిపాలిటీగా చేస్తామని చెప్పారు. ఇప్పటికీ కైకలూరు పంచాయతీ స్థాయిలోనే ఉండిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కైకలూరుని మున్సిపాలిటీగా మారుస్తాం. కైకలూరు, అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాలను చతుర్ముఖ నగరాలుగా తీర్చిదిద్దుతాం. కలిదిండి మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం రైతుబజార్లు నిర్మిస్తాం. ముదినేపల్లి మండలంలో ధాన్యం నిల్వ చేసుకునే గోదాములు నిర్మిస్తాం. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. కైకలూరు మండలంలో ఈఎస్ఐ ఆస్పత్రిని తీసుకొస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం. కైకలూరు- ఏలూరు రూరల్ ప్రాంతాలను కలిపే విధంగా బ్రిడ్జ్ నిర్మిస్తాం. కొల్లేరు సమస్యలు పరిష్కరిస్తాం. పెద్దిరెడ్డి అటవీ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన ఏనాడైనా కొల్లేరు వైపు చూశారా..? ఒడిశాలో మాదిరి పక్షుల సంరక్షణ కేంద్రం నిర్మించాలని మాట్లాడారా..? ఈ ప్రాంతాన్ని పర్యటక రంగంగా అభివృద్ధి చేస్తే స్థానికంగా ఉన్న వందలాది మంది యువతకు ఉపాధి కల్పించవచ్చనే ఆలోచన చేశారా..? ఆయనకు ఎంతసేపు ఎర్రచందనం నుంచి వచ్చే డబ్బులు గురించే తప్ప మన కొల్లేరు గురించి ఆలోచించే సమయం ఎక్కడిది..?

*** జర్నలిస్టులకు భద్రత కల్పిస్తాం**

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు అందరికీ నా శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలలో మీడియా కూడా ఒకటి. అలాంటి మీడియాను వైసీపీ ప్రభుత్వం భయపెట్టి తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూసింది. ఈ ఐదేళ్లలో 112 మంది జర్నలిస్టులపై దాడులు చేసింది. 430 మందిపై కేసులు పెట్టింది. పత్రికలు, ఛానల్స్ ను భయపెట్టడానికి జీవో నెంబర్ 1 ను తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 21 వేల మంది జర్నలిస్టులు ఉంటే కేవలం 9 వేల మందికి మాత్రమే అక్రిడేషన్లు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులకు న్యాయం చేస్తాం. భద్రత కల్పిస్తాం. అర్హత కలిగిన అందరికీ అక్రిడేషన్లు అందిస్తాం.


*** రైతాంగం వ్యతిరేకిస్తే ప్రధాన మంత్రే వెనక్కి తగ్గారు**

మన భూములు దోచుకోవడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట జగన్ ప్రమాదకరమైన యాక్ట్ తీసుకొచ్చాడు. దానిని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే కంటే ... జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని పిలవాలి. ఇప్పటికే మన పాస్ పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై జగన్ తన బొమ్మను వేసుకున్నాడు. రేపు వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులు గాల్లో దీపమే. ఆధార్ కార్డు తీసుకురావడానికి దాదాపు దశాబ్ద కాలంపాటు చర్చించి తీసుకొచ్చారు. భూములు దోచేసే ఈ చట్టం గురించి మన అసెంబ్లీలో ఒక్కసారి అంటే ఒక్కసారి కూడా చర్చ జరగలేదు. టీడీపీ నాయకులు ఎక్కడ దీనిపై అసెంబ్లీలో ప్రశ్నిస్తారోనని ఇంట్లో వాళ్లను వ్యక్తిగతంగా దూషించి అసెంబ్లీ నుంచి వెళ్లిపోయేలా చేశారు. రైతు చట్టం తీసుకొచ్చినప్పుడు కొంతమంది రైతాంగం వ్యతిరేకించారు. చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టడంతో ప్రధాన మంత్రి కూడా వెనక్కి తగ్గాల్సి వచ్చింది. వైసీపీ నాయకులు మాట్లాడితే ఈ యాక్ట్ కేంద్రం చేసిందని చెబుతున్నారు. కేంద్రం పరిశీలించమని ముసాయిదాను మాత్రమే పంపిస్తుంది. చట్టం అమలు చేయమని చెప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలే దానిపై అసెంబ్లీలో చర్చించి కష్ట నష్టాలు కేంద్రానికి తెలియజేయాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం మన ఆస్తిలో ఏదైనా సమస్య వస్తే... అది మనది అని నిరూపించుకోవడానికి పోలీస్ స్టేషన్, కోర్టులకు వెళ్లడానికి వీలుండదు. స్థానిక రెవెన్యూ అధికారే పరిష్కరిస్తాడంట... లేదంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని చెబుతున్నారు. ఎకరా, రెండు ఎకరాలు ఉన్న సామాన్యుడు హైకోర్టులు చుట్టూ తిరగగలడా..? అందుకే ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి" అన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 మే 2024




## నిరుల్లి, కూరగాయల సంఘ సభ్యులతో బొలిశెట్టి సమావేశం

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: బ్రహ్మానందరెడ్డి మార్కెట్ నందు నిరుల్లి కూరగాయలు సంఘం పెద్దలు, జట్టు కార్మికులు, గుమస్తాలతో సమావేశం అయిన జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసేందుకు మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని, అందరి అభివృద్ధి మాత్రమే తన ధ్యేయమని తెలియచేస్తూ మార్కెట్ తో చిన్న నాటినుండి తనకున్న అనుబంధం గుర్తు చేసుకున్నారు. గతంలో మున్సిపల్ చైర్మన్ గా తాను పనిచేసినప్పుడు చేసిన అభివృద్ధి గురించి ఇప్పటి ప్రభుత్వం యొక్క అసమర్థ పాలన గురించి తెలియచేసారు. మార్కెట్ లోని పెద్దలు నంద్యాల కృష్ణ మూర్తి మాట్లాడుతూ అందరికీ కావాల్సిన మంచి వ్యక్తి బొలిశెట్టి శ్రీనివాస్ గారు ఆయనను గెలిపించుకోవటం అందరి బాధ్యత అని తెలియచేసారు. కార్మికులు, గుమస్తాలు కలిసి ఆయనకు గాజు గ్లాస్ గుర్తు మీద ఓటు వేసి అత్యంత అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలియచేసారు.

## సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమి పాలన

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: రాష్ట్రంలో సంక్షేమం పేరుతో జగన్ ప్రభుత్వం అడుగడుగునా దోపిడీకి పాల్పడిందని కూటమి పాలనలో ఇటు ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు సమానంగా ముందుకు తీసుకెళ్తామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రావు పాలెం అప్పారావుపేట గొల్లగూడెం మోదుగ గుంట గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి భూపతి రాజు, శ్రీనివాస్ వర్మతో పాటు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండుటెండలో కూడా అభ్యర్థులకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇస్తానన్న సంక్షేమంతో పాటు రెట్టింపు ఫలాలు ప్రజలకు అందించడమే కూటమి లక్ష్యమన్నారు. రాష్ట్రం అన్ని రకాలుగా విధ్వంసం చేసిన జగన్ను సాగనంపి ప్రజలంతా భావితరాలకు బాటలు వేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ అభిమాన నాయకులకు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలన కొనసాగడం ఖాయమని కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యతను తనదని స్పష్టం చేశారు. కూటమి మేనిఫెస్టోకు బిజెపి మద్దతు లేదని జగన్ వర్గం చెప్తుందని అందులో వాస్తవం లేదన్నారు. ఓటమి మేనిఫెస్టో బిజెపి మేనిఫెస్టో అని ఆ మేనిఫెస్టోని నెరవేర్చే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, టిడిపి బిజెపి జనసేన నాయకుడు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.



## వీరఘట్టం మండలంలో ఎన్.డి.ఏ కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, వేంకంపేట గ్రామ పంచాయితిలో తోటపల్లి మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగరావు మరియు వీరఘట్టం మండలం అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి నిమ్మక జయకృష్ణ గారికి ఒక్కసారి ఒక్క అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండి మన పాలకొండ నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందాం అని ఇంటింటికి వెళ్లి వేడుకొంటూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత మాచర్ల అనిల్, లింగాల చంటి, చింత ఉమా, కర్రీ జగదీష్, కర్రీ ఉమా, అలజంగి కృష్ణ, పరిశీర్ల వెంకట్ రమణ నివర్తి శశి కుమార్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శులు జనసేన జానీ బి పి నాయుడు, మత్స, పుండరికం, కర్నెనా సాయిపవన్, మత్స వెంకట రమణ, మరియు స్థానిక గ్రామ నాయుకులు వారాడా భాస్కర్ రావు, ఉత్తరవల్లి శ్రీ రాములు, నాయుడు, వారాడా పెద్ద పారినాయుడు, వారాడా లక్షము నాయుడు, వారాడా వెంకట్ రమణ, వానా రామకృష్ణ మరియు మండలం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయకృష్ణ గారికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని ప్రజలకి పిలుపునిచ్చారు.

## అమలాపురంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, శెట్టిబలిజల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: అల్లవరం మండలం, బోడసకుర్రు బిఆర్ కె ఫంక్షన్ హాల్ జరిగిన సమావేశంలో శెట్టిబలిజలు టిడిపి కూటమికి మద్దతుగా ఓటు వేయాలని కోరిన రామచంద్రపురం అసెంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శెట్టిబలిజల ఆత్మీయ సమావేశంలో రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అమలాపురం ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు మరియు అమలాపురం పార్లమెంట్ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ లకు, పెచ్చెట్టి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి శెట్టి బలిజల మద్దతు తెలియజెసారు. ఈ ఐదు సంవత్సరాలు బీసీ కార్పొరేషన్ నుంచి ఒక్క ఋణం కూడా మంజూరు చేయలేదు. కులాల మధ్య చిచ్చు పెట్టడమే ఈ వైసీపీ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం. ప్రతి బూత్ లో ఓటు బదిలి జరగాలి. ప్రతి బూత్ లో ఉమ్మడి అభ్యర్థులకు మెజార్టీ రావాలి. కొంతమంది శెట్టిబలిజ నాయకులు మనతో ఆడుకుంటున్నారు. అన్నారని శెట్టిబలిజ నేత, రామచంద్రపురం టిడిపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్.. సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్, అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి ఆనందరావు, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచార వేగాన్నిపెంచిన టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: అమలాపురం నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు తన ప్రచార వేగాన్ని పెంచారు. గురువారం అమలాపురం ఎంపి అభ్యర్థి గంటి హరీష్ మాథుర్, ఆనందరావుతోపాటు ప్రచారంలో ఫాల్గొన్నారు. అల్లవరం మండలం బోడాసు కుర్రు, అల్లవరం, కోడూరుపాడు, గ్రామాలలో పర్యటించారు. కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను, హరీష్ మాధుర్ ను, గెలిపించాలని ఓటరులను అభ్యర్థించారు. అడుగడుగునా మహిళలు ఆనందరావుకు హారతులిచ్చి నీరాజనాలు పలికారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభ్యర్థులు ఇద్దరూ విజయపథంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో దెందుకూరి సత్యనారాయణ రాజు, శ్రీరామ్, వేగిరాజు వెంకటరాజు, రొక్కాల విజయలక్ష్మి, రొక్కాల నాగేశ్వరరావు, చింత శ్రీను, గణపతి, కొల్లు విష్ణుమూర్తి, లంకె భీమరాజు, యాళ్ల దొరబాబు, కంకిపాటి వీరబాబు, అడపా శ్రీను, మామిడిశెట్టి శ్రీరామ్, రాసూరి రాంబాబు, సుంకర సాయి, కె.వి,విప్పర్తి రామకృష్ణ, అంబటి లక్ష్మణ్, మోసిగంటి దుర్గారావు, మోసిగంటి, ఆకుల బుజ్జి, నాగిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

## బొబ్బిలి నియోజవర్గంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం




శతఘ్ని న్యూస్: బొబ్బిలి: జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసి సూపర్ 6 గ్యారంటీలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ ప్రచారంలో బొబ్బిలి జనసేన టీడీపీ బిజెపి నాయకులు జమ్ము గణేష్, భార్గవ్, అప్పారావు, సాయి శ్రీరాములు, ఈశ్వర్ రావు, రామారావు పాల్గొని. ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

శనివారం, 04 మే 2024


# బీసీలను మోసం చేసిన జగన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే హక్కులేదు



శతఘ్ని న్యూస్: ఏలూరు: బీసీలను నమ్మించి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కులేదని రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు పితాని సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. ఏలూరులో గౌడ సమాఖ్య ఆధ్వర్యంలో గౌడ, శెట్టిబలిజ, శ్రీ శయన, ఈడిగ ఆత్మీయ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి, టిడిపి నాయకులు పితాని సత్యనారాయణకు ఆత్మీయ స్వాగతం లభించింది. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి, ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆయనకు ఘన స్వాగతం పలికారు.. సదస్సు అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై పితాని విరుచుకుపడ్డారు.. బీసీల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ ఆ కార్పొరేషన్ల చైర్మన్‌లకు కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా వేయలేదంటూ ఎద్దేవా చేశారు.. ఇక బీసీ కార్పొరేషన్లకు నిధులు కూడా కేటాయించకపోవడం దారుణమైన చర్య అని అన్నారు. వ్యవస్థలను అడ్డుపెట్టుకొని సీఎం జగన్ బలహీన వర్గాల నాయకుల్ని రాజకీయంగా, సామాజికంగా అణచివేయాలనుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. పేదవానికి, ధనికులకు మధ్య ఉన్న వ్యత్యాసం కొనసాగే విధంగా అమలు చేస్తున్న పథకాలన్నీ రాజ్యాంగ స్వేచ్ఛకు గొడ్డలిపెట్టువంటివేనని, ఇప్పటికైనా అటువంటి విధానాలకు వైసిపి స్వస్తిపలకాలని హితవు పలికారు.. వైసిపి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు తిరిగి మళ్ళీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్ ఎన్ని డ్రామాలాడిన నమ్మే పరిస్థితి లేదన్న విషయాన్ని గ్రహించాలని, రానున్న రోజుల్లో కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని స్పష్టం చేశారు.. తొలుత నిర్వహించిన సదస్సులో ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూ వైసిపి పాలనలో దౌర్జన్యం, దోపిడి, లూటీలు పెరిగిపోయాయని, ఈ తరుణంలో ధర్మం వైపు ఉండాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రజల్ని మభ్యపెట్టేందుకు మరోసారి సిద్ధమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని సూచించారు. జనసేన ఏలూరు ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలతో పాటూ ప్రతిపక్షాల గొంతునొక్కే విధంగా వైసిపి రాక్షస పరిపాలన ఉందని, దీన్ని అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎమ్మార్డీ బలరాం, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి ప్రసాద్, పైడి లక్ష్మణరావు,ఎట్రించి ధర్మేంద్ర, వాసు నాయుడు, బోండా రాము నాయుడు, జనసేన రవి, వేముల బాలు, పలువురు గౌడ సంఘంనేతలు, జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు గానుగూడెం గ్రామంలో వైస్సార్సీపీకి కోలుకోలేని దెబ్బ



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, తూర్పు గానుగూడెం గ్రామంలో అధికార వైస్సార్సీపీ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ జిల్లా సేవాదళ్ కార్యదర్శి అబ్బిరెడ్డి వెంకటేశ్వర రావు, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన నాగరపు సురేష్, గండి విజయ్ కుమార్, చెలగల బుల్లదొరతో పాటుగా మరొక 20 మంది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి... రాజానగరం నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బత్తుల. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజారిటీతో జనసేనాని గెలుపు ఖాయం

శతఘ్ని న్యూస్: తిరుపతి: తమ జనసేనాని పవన్ కళ్యాణ్ పై ముద్రగడ పద్మనాభం ఎన్ని ఆరోపణలు చేసినా పిఠాపురం ప్రజల నమ్మరని.. లక్ష మెజార్టీతో గాజు గ్లాసు గుర్తు ను గెలిపించుకుంటామని, తిరుపతిలో అధికారులు వైకాపాకు అనుకూలంగా పనిచేస్తున్నారని, ఈసీ ఆదేశాల మేరకు అధికారులు పనిచేస్తున్నారా, వైకాపా కనుసన్నల్లో పనిచేస్తున్నారా తిరుపతి జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆరోపించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం మీడియా ముందు తిరుపతి జనసేన పార్టీ అబ్జర్వర్స్ గా నియమించిన అటికారి కృష్ణ, కూరగాయల లక్ష్మపతి లను మీడియాకు పరిచయం చేస్తూ.. కిరణ్ మాట్లాడారు ముద్రగడ్డ పద్మనాభం సొంత కూతురే ఆయన కు రివర్స్ అయిందన్నారు. ఇప్పుడు చెప్పుతో కొట్టినట్లు మాట్లాడిందని.. మరో సారి ముద్రగడ ఓవరాక్షన్ చేస్తే చెప్పుతో కొట్టేదానికి కూడా ఆమె సిద్ధం ఉందని చురకలు విసిరారు. వైసీపీ అధికారంలో లేకపోయినా అధికారులు వైకాపా భజన చేస్తున్నారని మండిపడ్డారు. తమను పోలీస్ అధికారులు ఆంక్షలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత సిఐఎస్, డీజీపీలను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన సూత్రధారి చేతివాటం ఉన్న అశోక్ రెడ్డిని కూడా మార్చాలని ఈ సి లకు లెటర్ రాశామని తెలియజేశారు. ఏది ఏమైనా రానున్నది. ఎన్ డి ఏ ఉమ్మడి కూటమి పార్టీల పాలనే నని వారు స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో.. నగర అధ్యక్షుడు రాజారెడ్డి, అకేపాటి సుభాషిని, హేమ కుమార్, మునుస్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## పీలేరు నియోజవర్గంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పీలేరు నియోజవర్గంలో పీలేరు బాబు సూపర్ 6 కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నాయకులు, టిడిపి నాయకులు, బిజెపి కూటమి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి ఇంటింటి ప్రచారం నిర్వహించిన జనసేన నాయకులు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు గురు మోహన్, ధన శేఖర్, కార్యదర్శులు గజేంద్ర, రాజేష్, సుబ్బరాజు శ్రీధర్, నల్లేరు, గణేష్, జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నందమూరి బాలకృష్ణకి మద్దతుగా ఆకుల ఉమేష్ ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: హిందూపురం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి నందమూరి బాలకృష్ణకి మద్దతుగా జనసేన పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో కోటిపి చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోటిపిలో, హిందూపురం మునిసిపాలిటీ 1వ వార్డ్ కొల్లకుంటలో ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, హిందూపురం పట్టణ, రూరల్ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, చక్రవర్తి, భాస్కర్, ప్రభు, విజయ్ జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రెంటపాళ్ళ గ్రామంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం




శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, రెంటపాళ్ళ గ్రామంలో ఎన్డీఏ కూటమి శాసనసభ అభ్యర్థి శ్రీ కన్నా లక్ష్మణ్ నారాయణ గారు, పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు గారి గెలుపు కోసం జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 మే 2024




## సీతంపేట మండలంలో ఎన్.డి.ఏ కూటమి ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ తరుపున ఎన్నికల ప్రచారం చేయడానికి సీతంపేట మండలం, అచ్చబ గ్రామం, అంటికొండ గ్రామం మరియు నారాయణ పేట గ్రామాలలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ శ్రీమతి పాలవలస యశస్వి ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థిని గొప్ప మెజారిటీతో గెలిపించవలసినదిగా కోరడం జరిగింది. ఆమెతో పాటు పాలకొండ పాయింట్ అఫ్ కాంటాక్ట్ నిమ్మక నిబ్రం, మండలం అధ్యక్షులు విశ్వనాథ్, ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ ప్రశాంత్ మరియు జనసేన పార్టీ తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: రాజోలు: సఖినేటిపల్లి మండలంలోని పలు గ్రామాల నుండి అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన పలువురు జనసేన నాయకులు రావూరి నాగు అధ్వర్యంలో జనసేన, టీడిపి, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వర ప్రసాద్ సమక్షంలో బర్రె నరసింహ వర్మ (సామెరు), మైలా ములాస్వామి, కొల్లు రమేష్, కొల్లు తరుణ్, రేకాడి రాజు, పొన్నమండ బండి ముత్యాల రాజు, కర్రి ఆంజనేయులు, కొల్లాటి నాగేశ్వర రావు, పొన్నమండ వెంకటేశ్వర్లు, తదితరులు జనసేన పార్టీ లో చేరారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుబ్బల ఫణి కుమార్, గుండుబోగుల పెద్దకాపు, పినిశెట్టి బుజ్జి, పొన్నాల ప్రభ, సర్పంచ్ ఒడుగు శ్రీను, పి కె, బొమ్మిడి ఏడుకొండలు, అద్దంకి చంద్రయ్య, బొక్కా పృధ్వి మరియు జనసేన టీడీపీ, బీజేపీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఎన్.డి.ఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి!



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా శుక్రవారం తొట్టంబేడు మండలం, కన్నలి ఎస్సీ కాలనీ, కన్నలి ఎస్టీ కాలనీ , కొత్త కన్నలి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ సుధీర్ రెడ్డికి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీ వరప్రసాద్ కి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్ గారు , నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది.

## కోటవారిపల్లి నందు ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం




శతఘ్ని న్యూస్: పుంగనూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ లో భాగంగా శుక్రవారం పుంగనూరు పట్టణలో జరిగిన కార్యక్రమంలో ఎన్.డి.ఏ ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ చల్లా రామచంద్రారెడ్డి సైకిల్ గుర్తు మరియు ఎంపీ గా బిజెపి పార్టీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు కమలం పువ్వు గుర్తు పై నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న పార్టీ చేస్తున్న అరాచకాలు మరియు దౌర్జన్యాలు రాబోవు ఉమ్మడి ప్రభుత్వం చేసే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరిగింది.

## బొడ్లంక గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: అడ్డతీగల మండలం, బొడ్లంక గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. జనసేన, తెలుగుదేశం, బిజెపి, పార్టీలు ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు ఎన్నికల గుర్తు సైకిల్ అరకు పార్లమెంటరీ ఎంపీ శ్రీమతి కొత్తపల్లి గీత ఎన్నికల గుర్తు కమలం ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, చెదల అంజి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పిలుపు – సైకిల్ గెలుపు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం: ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన మరియు ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుల గెలుపు కోసం, మన జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి గుడిలో ఆశీర్వాదం తీసుకొని సైకిల్ గుర్తును ప్రజల్లోకి మరింత ఎక్కువగా తీసుకోని వెళ్లేలా సైకిళ్ళ పర్యటన ప్రారంభించారు. 5,7,8,9 వార్డులోని అన్ని వీధులలో మన బొబ్బిలి అభివృద్ధి కోసం, సైకిల్ గుర్తుకు ఓటేయండి అంటూ ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఎన్డీఏ కూటమి శ్రేణులందరూ పాల్గొనడం జరిగింది.




## ఘనంగా గురాన అయ్యలు జన్మదిన వేడుకలు




శతఘ్ని న్యూస్: విజయనగరం: జనసేన నాయకులు గురాన అయ్యలు జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెలుగు ఆశ్రమం, పినవేమలి ఏబీసీడీ ఆశ్రమాల్లో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం జీఎస్ఆర్ హోటల్‌లో అభిమానులు సమక్షంలో బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. జిల్లాలోని జనసేన నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో అయ్యలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను స్ఫూర్తిగా తీసుకుని తన జన్మదినం రోజున అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో జనసేన బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ పెద్దల సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 04 మే 2024




## లక్ష్మణేశ్వరం గ్రామంలో మన కోసం మన నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజవర్గం, లక్ష్మణేశ్వరం గ్రామంలో "మన కోసం మన నాయకర్" కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు,మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కొవ్వలి రామ్మోహన్ నాయుడు. ఈ కార్యక్రమంలో తిరుమణి వెంకటరాజు, మల్లిపూడి చిన్నబాబు, వెన్న మురళి, కర్ణ కుమార్, బోణం నాగేశ్వరరావు, మల్లిపూడి దొరబాబు, వెన్న నరేష్, చాగంటి పార్ధసారథి, చాగంటి అంజిబాబు, చాగంటి కొండలరావు, చాగంటి సురేష్, చాగంటి ఆనంద్, ముద్దాల సుధాకర్, తిరుమణి పూర్ణ, పెమ్మాడి సుధాకర్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నరసాపురం 18,19వ వార్డులలో మన కోసం మన నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం 18వ వార్డు మరియు 19వ వార్డులో "మన కోసం మన నాయకర్" కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం బాబ్జి, తోట నాని, వలవల నాని, బందెల రవీంద్ర, జక్కం శ్రీమన్నారాయణ, బెల్లంకొండ నాయుడు, మునికోటి కోటేశ్వరరావు, చెన్నంశెట్టి రాజీవ్, ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్.మల్లికార్జున, ఎస్. మహాలింగం, వి.వర్మలింగం, జి.కోటి, జి.శివకుమార్, ఎమ్.శివ రంగ గణేష్, ఎస్.జగదీష్, ఎస్ సాయికుమార్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వారతిప్ప గ్రామంలో మన కోసం మన నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: వారతిప్ప గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్, మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు మరియు కొవ్వలి రామమోహన నాయుడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రామచంద్ర నగర్ నందు ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం: జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఉమ్మడి అనంతపురం అర్బన్ నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని మరియు అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసి అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కోట వారి పల్లి నందు ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: మదనపల్లి రూరల్, కోట వారి పల్లి నందు ఎన్డీఏ కూటమి అభ్యర్థి షాజహాన్ బాషా అధ్యక్షతన సొక్కం సత్యనారాయణ, సొక్కం వేణు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జనసేన రాష్ట కమిటీ సభ్యులు దారం అనిత, ధరణి మరియు కోటివారిపల్లె జనసేన యూత్ మల్లికార్జున్, గురు, నరేష్, సూరి, దినేష్ మరియు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 04 మే 2024




## Janasena Candidates Constituencies, Names and EVM Serial Numbers:

- పిఠాపురం - కొణిదెల పవన్ కళ్యాణ్ - 4
- రాజోలు - దేవ వర ప్రసాద్ - 4
- రాజానగరం - బత్తుల బలరామ కృష్ణ - 5
- పి గన్నవరం - గిడ్డి సత్యనారాయణ - 5
- కాకినాడ రూరల్ - పంతం నానాజీ - 6
- నిడదవోలు - కందుల దుర్గేష్ - 7
- తాడేపల్లిగూడెం - బొలిశెట్టి శ్రీనివాస్ - 5
- భీమవరం - పులపర్తి రామాంజనేయులు - 10
- నరసాపురం - బొమ్మిడి నాయకర్ - 9
- ఉంగుటూరు - పత్సమట్ల ధర్మరాజు - 4
- పోలవరం - చిర్రి బాలరాజు - 5
- యలమంచిలి - సుందరపు విజయ్ కుమార్ - 8
- అనకాపల్లి - కొణతాల రామకృష్ణ - 7
- పెందుర్తి - పంచకర్ల రమేష్ బాబు - 7
- విశాఖపట్నం సౌత్ - వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ - 9
- నెల్లిమర్ల - లోకం నాగ మాధవి - 10
- పాలకొండ - నిమ్మక జయకృష్ణ - 5
- తెనాలి - నాదెండ్ల మనోహర్ - 7
- అవనిగడ్డ - మండలి బుద్ధ ప్రసాద్ - 6
- తిరుపతి - అరణి శ్రీనివాసులు - 3
- రైల్వే కోడూరు - అరవ శ్రీధర్ - 4

